క్లుప్తంగా

అగ్గిపుల్లపై అల్లు అర్జున్



ఏలూరు (టూటౌన్): ఉత్తమ జాతీయ నటుడుగా అవార్డు అందుకున్న అల్లు అర్జున్ చిత్రాన్ని అగ్గిపుల్లపై రూపొందించారు మైక్రో ఆర్టిస్ట్ మేతర సురేష్‌బాబు. పుష్ప సినిమాలోని సన్నివేశంలో కన్పించే అల్లు అర్జున్ చిత్రాన్ని అగ్గిపుల్లపై నిర్మించారు. తెలుగు సినీ పరిశ్రమకు తగిన గుర్తింపు దక్కిందని ఆయన పేర్కొన్నారు.

వలంటీర్ సేవా నిరతి



విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో లక్ష్మి నుంచి ఈకేవైసీ సేకరిస్తున్న వలంటీర్ భుజంగరావు

ఏలూరు రూరల్: చొదిమెళ్ల వలంటీర్ బండారు భుజంగరావు తన సేవా నిరతి చాటుకున్నాడు. కాపునేస్తం పథకం అర్హురాలు వాడవల్ల లక్ష్మీ అనారోగ్యానికి గురై కొద్దిరోజులుగా విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. కాపునేస్తం తుది గడువు ముగుస్తుండడంతో వలంటీర్ భుజంగరావు శుక్రవారం విజయవాడ వెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న లక్ష్మీ వేలిముద్రలు (ఈకేవైసీ) సేకరించాడు. ఆమెకు కాపు నేస్తం ద్వారా నగదు అందుకునే అవకాశం దక్కింది. వలంటీర్‌ను కార్పొరేటర్ బత్తిన విజయకుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

రోడ్ల నిర్మాణం కోరుతూ వినతి

ఏలూరు (టూటౌన్): ఏలూరులో అస్తవ్యస్తంగా తయారైన రోడ్లను, పైపులైన్ పేరుతో తవ్వేసిన రోడ్లను వెంటనే నిర్మించాలని కోరుతూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. మున్సిపల్ అడిషనల్ కమిషనర్ బాపిరాజుకు వినతిపత్రం అందజేశారు. న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు.వెంకటేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడారు. ఎర్రా శ్రీనివాసరావు, మంగం అప్పారావు, డి.వీరినాయుడు, సందక అప్పారావు, మంగరాజు రాము, జగ్గు వెంకటరమణ, బి.వీరభద్రరావు, రంగాల నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో వెలుగులు

- రూ.13.50 కోట్లతో సబ్‌స్టేషన్ల నిర్మాణం
- 26,500 ఇళ్లకు విద్యుత్ సౌకర్యం



కొమడవోలు జగనన్న కాలనీలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆళ్ల నాని (ఫైల్)



జగనన్న కాలనీల్లో విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్న దృశ్యం

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో జగనన్న కాలనీలు విద్యుత్ వెలుగులతో కళకళలాడుతున్నాయి. వేలాది మంది పేదలు నివసించే జగనన్న కాలనీల్లో పూర్తిస్థాయిలో విద్యుత్ సౌకర్యం ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మూడు జగనన్న కాలనీల్లో విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మించారు. ఒక్కో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.4.50 కోట్లు ఖర్చు చేశారు. మూడు విద్యుత్ సబ్‌స్టేషన్లకు రూ.13.50 కోట్లు నిధులు వెచ్చించారు. కొమడవోలులో 10 వేలు, పోణంగి లేఅవుట్‌లో 9,500, చొదిమెళ్ల లేఅవుట్‌లో ఏడు వేల ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఇల్లులేని పేద కుటుంబం ఉండకూడదనే ప్రధాన లక్ష్యంతో ఎమ్మెల్యే ఆళ్ల నాని పని చేస్తున్నారు. ఏలూరు నగరంలో 30 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. మూడు జగనన్న కాలనీల్లో భారీగా లేఅవుట్లు వేసి 26,500 మందికి ఇళ్లు కేటాయించారు. పట్టాలు పంపిణీ చేసి చేతులు దులుపుకోకుండా జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశారు. ప్రతి నెలా జగనన్న కాలనీల్లోని సౌకర్యాలపై అధికారులతో సమీక్షిస్తూ, రెండు నెలలకు ఒకసారి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ పనుల ప్రగతిపై ఆరా తీస్తున్నారు.

విద్యుత్ సౌకర్యం



పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి వదిలేయకుండా సొంతిల్లు ఉండాలనే ఉద్దేశంతో ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు సహాయం అందిస్తున్నారు. జగనన్న కాలనీల్లో సకల సౌకర్యాలు ఉండేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక ప్రణాళిక అమలు చేయిస్తున్నారు. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని సారథ్యంలో నియోజకవర్గంలోని మూడు కాలనీల్లోనూ విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ఒక్కో సబ్‌స్టేషన్‌కు రూ.4.50 కోట్లు వెచ్చించారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా ప్రభుత్వం పనిచేస్తోంది.

– నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏలూరు డిప్యూటీ మేయర్

మౌలిక సదుపాయాల కల్పన



గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వినూత్నంగా ఆలోచిస్తూ జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తుంది. రోడ్లు, డ్రెయినేజీ, తాగునీరు, విద్యుత్ సౌకర్యం వంటివి ప్రజలకు ముందుగానే అందజేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని చొరవతో కొమడవోలు, చొదిమెళ్ల, పోణంగి కాలనీల్లో రూ.13.50 కోట్లు వ్యయంతో విద్యుత్ సబ్‌స్టేషన్లు నిర్మాణం చేయటం విశేషం.

– మోటమర్రి సదానందకుమార్, పార్టీ వాణిజ్యసెల్ ఏలూరు

27న అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం

ఏలూరు (టూటౌన్): అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 27న స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్టు అసోసియేషన్ నాయకులు యర్రా వెంకటేశ్వరరావు, బండి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొంటారని పేర్కొన్నారు.

మైబాబు నియామకంపై హర్షం

ఏలూరు రూరల్: వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా కోశాధికారిగా మంచెం మైబాబు నియామకంపై ఆ పార్టీ కొమడవోలు శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం కొమడవోలులో మైబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్తా కృషి చేయాలని మైబాబు సూచించారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని ఆధ్వర్యంలో డివిజన్ స్థాయిలో పట్టుదలతో పనిచేయాలని, పార్టీ విజయం రాష్ట్రానికి ఎంతో అవసరమని ఆయన వివరించారు. సీఎం జగన్, ఎమ్మెల్యేగా నాని మరోసారి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు



సత్రంపాడులోని సౌభాగ్యలక్ష్మి



విశేషాలంకరణలో నూకాలమ్మవారు



సత్రంపాడులోని అంబికాదేవి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): శ్రావణ మాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పర్వదినం సందర్భంగా నగరంలోని పలు అమ్మవార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం అమ్మవార్లకు విశేష అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం లలితా సహస్రనామ పారాయణలు, మణిద్వీప వర్ణన పారాయణలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు విశేష అలంకరణలు చేశారు. సత్రంపాడు శ్రీ సౌభాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధైర్యలక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఆచరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన ఏర్పాటుచేశారు. సాయంత్రం అమ్మవారికి పంచ హారతులు ఇచ్చి, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. తీర్థ ప్రసాద వినియోగం చేశారు. అర్చకులు వారణాశి శ్రీ రాఘవేంద్ర శర్మ విశేష పూజలు చేయగా, ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.



ఏలూరు 12 పంపుల సెంటరులో కనకదుర్గమ్మను దర్శించుకుంటున్న భక్తులు

ఫైర్‌సేఫ్టీ నిబంధనలకు తూట్లు

ఏలూరు టౌన్: ఏలూరు నగరంలో అత్యంత బిజీగా ఉండే ఆర్ఆర్‌పేట ప్రాంతంలో షాపింగ్ మాల్స్, వస్త్ర దుకాణాలు నిబంధనలు గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా భవనాలు నిర్మించారు. నిత్యం వందలాది మంది కస్టమర్లు షాపింగ్ మాల్స్‌లో వస్తుంటారు. ఐతే వినియోగదారుల ప్రాణాలకు ఏమాత్రం విలువ ఇవ్వకుండా భవన నిర్మాణాలు చేయటం చర్చనీయాంశంగా మారింది. కనీసం అగ్నిమాపక నిబంధనలు సైతం పాటించకుండా భారీ భవనాలు నిర్మించటం, అనుమతులు మంజూరుపై అధికారులు ఆరా తీస్తున్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ సింగలూరి వెంకటేశ్వరరావు, డీఈ శ్రీనివాసన్, ఏఈ టి.శ్రీనివాసరావు, టౌన్‌ప్లానింగ్ అధికారి మల్లేశ్వరరావు, సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు. కొలతలు వేసి మరీ నిబంధనలు పాటించలేదని నిర్ధారించారు.

టౌన్‌ప్లానింగ్ నిర్లక్ష్యం

ఏలూరు ఆర్ఆర్‌పేటలో ఓ వస్త్రదుకాణం భారీ భవనంలో ఏర్పాటు చేశారు. ఈ భవన నిర్మాణంలో యాజమాన్యం నిబంధనలు గాలికి వదిలేసినట్లు విజిలెన్స్ తనిఖీల్లో తేలింది. అగ్నిమాపక శాఖ నుంచి అనుమతులు పొందకుండానే భవన నిర్మాణం చేపట్టారు. రోడ్డు నుంచి 20 మీటర్లు దూరం ఉన్నప్పటికీ ఫైర్‌సేఫ్టీ నిబంధనలు పాటించలేదని అధికారులు చెబుతున్నారు. ఏలూరు టౌన్‌ప్లానింగ్ అనుమతులకు విరుద్ధంగా పైన మరో అంతస్తు నిర్మించినట్టు తనిఖీల్లో తేలింది. ఏలూరు టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే భవన నిర్మాణాల్లో అక్రమాలు, అవినీతి చోటుచేసుకుంటుందని ఆరోపించారు. ఇదే సెంటర్‌లోని మరో కాంప్లెక్స్‌లోనూ అగ్నిమాపక నిబంధనలు పాటించలేదని అధికారులు చెబుతున్నారు. టౌన్‌ప్లానింగ్ అనుమతులకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేసినట్లు తనిఖీల్లో వెల్లడైందని విజిలెన్స్ డీఎస్పీ వెంకటేశ్వరరావు చెబుతున్నారు.



ఆర్ఆర్‌పేట జీవీ మాల్ వద్ద అగ్నిమాపక నిబంధనలు తనిఖీ చేస్తున్న విజిలెన్స్, అగ్నిమాపక, టౌన్ ప్లానింగ్



ఏలూరు ఆర్ఆర్‌పేట మోక్షర్ల కాంప్లెక్స్ వద్ద తనిఖీలు చేస్తున్న అధికారులు

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	32	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	16	చిక్కుడు కాయలు	70-124
వంకాయలు (కాంతులు)	30	చామదుంపలు	42
వంకాయలు (తెలుపు)	26	ములక్కాడలు	05-08
బెండకాయలు	16	కంద	40
పచ్చిమిర్చి	30	బీట్‌రూట్	36
కాకర కాయలు	44	కీరా దోస	36
బీరకాయలు	40-54	ఫ్రెంచ్‌బీన్స్	72
బీరకాయలు (పందిరి)	30-48	అల్లం	120-220
క్యాబేజీ	32	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	36	పాలకూర	10
దొండకాయలు	36	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	32	గోంగూర	07
గోరుచిక్కుడు	36	పుదీనా	05
దోసకాయలు	30-46	బఠాణి	--
ఆనబకాయ (1)	15-20	క్యాప్సికమ్	64
పొట్లకాయ(1)	20-25	చిలకడదుంప	40

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	23
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	30
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	21
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	23

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	08
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	08
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	01
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	32
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	19
ఏలూరు - బీహెచ్ఈఎల్	22.15	34820	27
ఏలూరు -బీహెచ్ఈఎల్	08.00	4794	రద్దు
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	27
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	33
ఏలూరు -తిరుపతి	16.00	4830	23

రచయిత శ్రీనివాసరావుకు అభినందనలు



బిజినెస్ ఆర్గనైజేషన్ పుస్తకాన్ని ప్రసాద్‌కు అందిస్తున్న దృశ్యం

ఏలూరు (టూటౌన్): సర్ సీఆర్‌రెడ్డి కళాశాల ఎంబీఏ విభాగాధిపతి, డైరెక్టర్ డాక్టర్ రంగు శ్రీనివాసరావు బీకాం, బీబీఏ, ఎంకాం, ఎంబీఏ విద్యార్థుల కోసం రచించిన బిజినెస్ ఆర్గనైజేషన్ అనే పుస్తకం రచించడం అభినందనీయమని సర్ సీఆర్‌రెడ్డి విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ ఎంబీఎస్‌వీ ప్రసాద్ అన్నారు. ఈ పుస్తకం కేంద్రం ప్రవేశపెట్టి అమలు చేసిన నూతన జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. డాక్టర్ శ్రీనివాసరావు గతంలో కూడా అనేక పుస్తకాలు రచించారని అవి విద్యార్థులకు ఉపయోగకరమని తెలిపారు. ఈ సందర్భంగా బిజినెస్ ఆర్గనైజేషన్ పుస్తకాన్ని శ్రీనివాసరావు ప్రసాద్‌కు అందజేశారు. ఆదికవి నన్నయ్య విశ్వ విద్యాలయం ద్వారా పరిశోధన డైరెక్టర్స్‌గా ఎంపికైన కళాశాల అధ్యాపకులు రంగు శ్రీనివాసరావు, వై.సౌజన్య, తేర రాజేష్, వీఆర్ఎస్ బాబు యలమర్తిలనూ ప్రసాద్ అభినందించారు. రచయిత శ్రీనివాస్‌ను కళాశాల డిగ్రీ, పీజీ కరస్పాండెంట్స్ కేఎస్ విష్ణుమోహన్, కానాల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ కేఏ రామరాజు, పీజీ డైరెక్టర్ వీఆర్‌యస్ బాబు యలమర్తి తదితరులు అభినందించారు.

ఆలపాటిపై సస్పెన్షన్ వేటు

దెందులూరు: మొండూరు గ్రామానికి చెందిన ఆలపాటి నర్సింహామూర్తిపై వైఎస్సార్ సీపీ అధిష్టానం సస్పెన్షన్ వేటు వేసింది. ఆలపాటి నర్సింహామూర్తి వైఎస్సార్ సీపీలో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నట్లుగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ఫిర్యాదును పరిశీలించిన తరువాత అందులో పేర్కొన్న అంశాలు నిజమని అధిష్టానం నిర్ధారించింది. ఉభయగోదావరి జిల్లాల వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్లు పీ మిథున్‌రెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్ ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్లనాని ఆలపాటి నర్సింహామూర్తిని వైఎస్సార్ సీపీ నుంచి సస్పెండ్ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు శుక్రవారం లిఖితపూర్వ ఆదేశాలు జారీ చేశారు.

మండలాల్లో పర్యటించిన అధికారులు



అప్పనవీడులో గర్భిణులతో సమావేశమైన డీపీఓ విశ్వనాథ్

ఏలూరు (మెట్రో): మండల ప్రత్యేక అధికారులు వారంలో ప్రతి శుక్ర, శనివారాలు తమ మండలంలో పర్యటించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును పర్యవేక్షించాలన్న జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలువురు అధికారులు శుక్రవారం మండలాల్లో పర్యటించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ తదితర కేంద్రాలను పరిశీలించారు. జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి కృపావరం దెందులూరులోని సచివాలయం -2 పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి, మహిళలకు, పిల్లలకు అందుతోన్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రులను కలిసి వారికి అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఉద్యాన శాఖాధికారి రామమోహన్‌రావు, నూజివీడు మండలం బొరవంచలో అంగన్‌వాడీ, వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా అంగన్వాడీ సిబ్బంది పోషకాహారం అందిస్తున్నది లేనిదీ ఆరా తీశారు. పశు సంవర్ధక శాఖ జేడీ జి.నెహ్రూబాబు, అంగన్‌వాడీ, వైద్య సిబ్బందితో కలిసి చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలోని పాఠశాలను సందర్శించి, రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తోన్న వైద్యం, పోషకాహారంపై ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు, మహిళలకు అందిస్తున్న పౌష్టికాహార కిట్ల వివరాలను అడిగి తెలుసుకుని, ఆ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి అంగన్‌వాడీ సిబ్బంది ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. పెదపాడు మండలం అప్పనవీడు గ్రామంలో జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ పర్యటించారు. స్థానికంగా చదువు మధ్యలో నిలిపివేసిన డ్రాప్‌అవుట్ విద్యార్థి మజ్జి ఇందు కుటుంబసభ్యులను కలిసి స్కూల్‌కు పంపించేందుకు చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా గర్భిణులు, బాలింతలతో సమావేశమై రక్తహీనత గురించి వాకబు చేశారు.

'గడపగడపకు' కార్యక్రమంతో గ్రామాల్లో మార్పు

దెందులూరు: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో గ్రామాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలు ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని పరిష్కరించడంతో పాటు, అర్హులకు పథకాలు అందించేందుకు, అభివృద్ధి పనులను సమీక్షించేందుకు ఈకార్యక్రమం దోహదపడుతోందని ఆయన అన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అన్నారు. శుక్రవారం రాత్రి పోతునూరులో దెందులూరు ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, సర్పంచ్ బోదుల స్వరూప్, సొసైటీ అధ్యక్షుడు డీఎన్‌వీ ప్రసాద్ (బజ్జి), పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొఠారు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజాప్రతినిధులు, అధికారులను ప్రజలకు వద్దకు పంపించి సమస్యలు పరిష్కరింపజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షులు తలారి రామకృష్ణ, పార్టీ నాయకులు రమేష్, బీశెట్టి నూకరాజు, రమేష్, బుద్దా అర్జున, పెనుగంటి అప్పారావు, మల్లా సత్తిపండు, పిల్లా శ్రీనివాస్, వలంటీర్లు, గృహసారదులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఉన్నారు.

నేడు సత్యవోలులో..

పెదపాడు: మండలంలోని సత్యవోలు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించనున్నట్లు బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, మండల కన్వీనర్ అప్పన ప్రసాద్ తెలిపారు. సత్యవోలులో మధ్యాహ్నం 3గంటల నుంచి రాత్రి 9గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు.

మద్దుల కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

దెందులూరు: వైఎస్సార్ సీపీ నాయకులు మద్దుల వినోద్ ఆకస్మిక మరణం తనను కలిచివేసిందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. వినోద్‌ను ఆస్పత్రికి వెళ్లి పరామర్శించానని, సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి వస్తారని భావించనన్నారు. వినోద్ మృతికి ఎమ్మెల్యే సంతాపం తెలిపారు.

వ్యాయామ విద్యకు ఉజ్వల భవిష్యత్తు

దెందులూరు: వ్యాయామ విద్యకు ఉజ్వల భవిష్యత్తు కచ్చితమైన ఉద్యోగ భద్రత ఉందని బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.మహేంద్రరావు అన్నారు. శుక్రవారం వ్యాయామ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్.నత్తానియేలు అధ్యక్షతన వ్యాయామ విద్య, ప్రాధాన్యత అనే అంశంపై సమావేశం నిర్వహించారు.